క్లుప్తంగా

అందరికీ నాణ్యమైన వైద్యం

గిద్దలూరు రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్యం అందుబాటులోకి వచ్చిందని నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని నంద్యాల రోడ్డు పీహెచ్‌సీలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రతి ఇంటి వద్దకు చేరుకుని వారి ఆరోగ్య స్థితిగతుల వివరాలు తెలుసుకుంటున్నారన్నారు. కమిషనర్ రామకృష్ణయ్య, వైస్ చైర్మన్ ఆర్‌డీ రామకృష్ణ, డాక్టర్లు సుమయా, షరీఫ్ పాల్గొన్నారు.

ప్రజారోగ్యమే జగనన్న లక్ష్యం



వైద్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ

మార్కాపురం టౌన్: రాష్ట్రంలోని ప్రజలందరికీ మెరుగైన వైద్యసేవలు అందించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించి రెండో విడత నిర్వహించుకుంటున్నామని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మార్కాపురం 3వ సచివాలయం పరిధిలోని 3, 4, 6, 7, 8వ వార్డుల్లో ప్రజలకు అర్బన్ హెల్త్ సెంటర్‌లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల వద్దకే స్పెషలిస్ట్ వైద్యులు వచ్చి మెరుగైన సేవలు అందించేలా చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. అనంతరం పలువురికి మందులు పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్మన్ కృష్ణ, డీఎంహెచ్‌ఓ రాజ్యలక్ష్మి, సీనియర్ మెడికల్ ఆఫీసర్ రాహుల్, డీఈ సుబానీ, కౌన్సిలర్లు సిరాజ్, దొడ్డా భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

అక్రమ మద్యం స్వాధీనం

కొమరోలు: మద్యం అక్రమంగా తరలిస్తున్న ఓ వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ ఎ.సుబ్బరాజు తెలిపారు. పట్టణంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో 20 క్వార్టర్ బాటిల్స్‌ను రవి అనే వ్యక్తి పోసుపల్లె గ్రామానికి అక్రమంగా తరలిస్తుండగా బుధవారం సాయంత్రం అతడిని అదుపులోకి తీసుకుని మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధనలో సీఎం జగనన్న

- ఓట్ల కోసం హామీలు ఇచ్చేది చంద్రబాబు
- ఇచ్చిన మాటకు కట్టుబడింది సీఎం వైఎస్ జగన్
- అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు భారీగా తరలి రావాలి
- జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ



పోస్టర్‌లు ఆవిష్కరిస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డి



కార్యక్రమానికి హాజరైన వైఎస్సార్ సీపీ నాయకులు

దర్శి: బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనలో అప్పట్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి, ఇప్పుడు సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఉన్నారని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. స్థానిక బూచేపల్లి నివాసంలో నియోజకవర్గంలోని ఐదు మండలాలు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో బుధవారం వారు సమావేశమయ్యారు. ఈ నెల 19న ప్రారంభమయ్యే సామాజిక న్యాయ మహాశిల్పం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్మృతి వనం పోస్టర్లను ఆవిష్కరించారు. వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డిలు మాట్లాడుతూ భరతమాత ముద్దుబిడ్డ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.404 కోట్లతో విజయవాడ నడిబొడ్డులో 20 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. గతంలో చంద్రబాబు 100 అడుగుల అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తానని అమరావతి రాజధాని గ్రాఫిక్స్‌లో ఫొటో చూపించి దళితుల ఓట్లేయించుకుని వదిలేశారన్నారు. దేశంలో ఎంతో మంది పార్టీల నాయకులు ఉన్నా ఒక్క సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే అంబేడ్కర్‌పై ప్రేమతో రెండేళ్లలోనే స్వరాజ్య మైదానంలో దేశం గర్వించే విధంగా విగ్రహాన్ని నిర్మించారన్నారు. రూ.2 వేల కోట్లు విలువ చేసే ఆ స్థలాన్ని నాటి టీడీపీ హయాంలో చంద్రబాబు, టీడీపీ నాయకులు కొల్లగొట్టాలని ప్రయత్నించారని ఆరోపించారు. సీఎం వైఎస్ జగన్ అంత విలువైన స్థలంలో 125 అడుగుల ఎత్తుతో అంబేడ్కర్ విగ్రహాన్ని మరో 80 అడుగుల బేస్ ఏర్పాటు చేసి 200 అడుగుల ఎత్తు అంబేడ్కర్ స్మృతివనం ఏర్పాటు చేశారన్నారు. అందులో 2 వేల మంది వీక్షించే థియేటర్, 3 వేల మంది కూర్చునే ఆడిటోరియం, ఫొటో గ్యాలరీ, లైబ్రరీ, వాటర్ ఫౌంటైన్‌లు, సుందరమైన పార్కుతో ఆయన స్మృతి వనం దేశం గర్వించేలా ఉందన్నారు. మార్కెట్ యార్డ్ పదవులకు కూడా రిజర్వేషన్‌లు కేటాయించి ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలకు సమన్యాయం చేసిన గొప్ప సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని స్పష్టం చేశారు. 19వ తేదీ ఉదయం 9 గంటల నుంచి నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి 20 బస్సులు బయల్దేరుతున్నాయని, అవి చాలకపోతే మరిన్ని బస్సులు ఏర్పాటు చేస్తామని చెప్పారు. అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

షేక్ కార్పొరేషన్ డైరెక్టర్, వైద్యవిభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎస్ఎం బాషా, దర్శి తాళ్లూరు మండలాల కన్వీనర్‌లు వెన్నపూస వెంకటరెడ్డి, తూము వెంకట సుబ్బారెడ్డి, ఎంపీపీ సుధా అచ్చయ్య, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు గాలి మూటి దేవప్రసాద్, దొనకొండ జేసీఎస్ కన్వీనర్ గుంటు పోలయ్య, జెడ్పీటీసీలు రత్నరాజు, నుసుం నాగిరెడ్డి, సొసైటీ అధ్యక్షులు వేమిరెడ్డి చెన్నారెడ్డి, పోతిరెడ్డి నాగిరెడ్డి, వైస్ ఎంపీపీ సోము దుర్గారెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి, కోరే సుబ్బారావు, మాజీ ఎంపీపీలు ఇత్తడి దేవదానం, గోళ్లపాటి మోషే, కోట రామిరెడ్డి, పోశం మధుసూదన్‌రెడ్డి, మాజీ మండల కన్వీనర్‌లు కాకర్ల కృష్ణారెడ్డి, సూదిదేవర అంజయ్య, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కేవీరెడ్డి, సొసైటీ మాజీ ఉపాధ్యక్షుడు సద్ది పుల్లారెడ్డి, నాయకులు మానికొండ వెంకయ్య, బిజ్జం శ్రీనివాసరెడ్డి, భాస్కర్‌రెడ్డి, చింతా శ్రీనివాసరెడ్డి, చంద్రగిరి గురవారెడ్డి పాల్గొన్నారు.

మహనీయుడు శ్రీకృష్ణదేవరాయలు



శ్రీకృష్ణదేవరాయలు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీసీ సంఘ నాయకులు

మార్కాపురం: దేశ భాషలందు తెలుగు లెస్స అని ప్రకటించిన మహానుభావుడు శ్రీకృష్ణ దేవరాయలు అని ఏపీ యాదవ జేఏసీ కమిటీ చైర్మన్ పీఎల్‌పీ యాదవ్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక బీసీ భవన్‌లో శ్రీకృష్ణ దేవరాయలు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మార్కాపురంలో లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవస్థానం నిర్మాణానికి కృషి చేశారని, తెలుగు భాష గొప్పదనం, భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పారని కొనియాడారు. కార్యక్రమంలో బీసీ సంఘ నాయకులు పాల్గొన్నారు.

అయోధ్య అక్షతల పంపిణీ



డిప్యూటీ డైరెక్టర్‌కు అక్షతలు అందజేస్తున్న నిర్వాహకులు

గిద్దలూరు రూరల్: అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్రం కమిటీ సభ్యులు బుధవారం స్థానిక అటవీశాఖ డిప్యూటీ డైరెక్టర్ వై.నరసింహారావు, తహసీల్దార్ డి.సీతారామయ్య, ఎస్సై వి.మహేష్‌లను కలిసి అక్షతలు అందజేశారు. ఈ సందర్భంగా అయోధ్య నుంచి వచ్చిన అక్షతల విశిష్టత గురించి వివరించారు. గిద్దలూరు ఆలయాల కమిటీ అధ్యక్షుడు చేరెడ్డి యర్రారెడ్డి, సమరత సేవా సంస్థ నిర్వాహకులు సూరే కృష్ణారావు, సభ్యులు నరసింహారావు, భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

కొడుకును గెలిపించుకోలేని బాబు రాష్ట్రాన్ని ఏలుతాడట!

- వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్



పుల్లలచెరువులో ప్రజలకు అభివాదం చేస్తున్న చంద్రశేఖర్

పుల్లలచెరువు: 40 ఏళ్ల అనుభవంతో కుమారుడిని గెలిపించుకోలేని టీడీపీ అధినేత బాబు రాష్ట్రాన్ని ఏలుతాననడం విడ్డూరంగా ఉందని వైఎస్సార్ సీపీ యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన వైఎస్సార్ సీపీ కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మండలంలోని మల్లాపాలెం నుంచి పుల్లలచెరువుకు భారీ ర్యాలీ నిర్వహించగా ప్రజలు చంద్రశేఖర్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం పుల్లలచెరువులో ఉన్న దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి, బాబూజగ్జీవన్‌రామ్, అంబేడ్కర్, మండల సీనియర్ నాయకుడు దివంగత నేత కంచర్ల వీరయ్య విగ్రహాలకు పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కంచర్ల వీరయ్య ఇంటికెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం మండల కన్వీనర్ బీవీ సుబ్బారెడ్డి అధ్యక్షతన కార్యకర్తల సమావేశం జరిగింది. చంద్రశేఖర్ మాట్లాడుతూ తాను వైఎస్సార్ సీపీకి ఒక సామాన్య కార్యకర్తనని, జగనన్న వీరాభిమానినని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తనపై నమ్మకంతో యర్రగొండపాలెం సమన్వయకర్తగా బాధ్యతలు అప్పగించారని, త్వరలో జరిగే ఎన్నికల్లో అందరి సహకారంతో వైఎస్సార్ జెండాను ఏగురవేయాలన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఎన్నడూ లేని అభివృద్ధి చూశామన్నారు. చంద్రబాబు ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. గతంలో బాబు హయాంలో దోచుకోవమే తప్ప రాష్ట్రానికి చేసింది ఏమీ లేదన్నారు. గతంలో ఏ పథకం కావాలన్నా క్యూలో ఉండాల్సి వచ్చేదని, జగనన్న ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి పథకం ఇంటి వద్దకే వచ్చి చేరుతుందన్నారు. ప్రజా సంక్షేమం కావాలంటే వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఖచ్చితంగా రావాల్సిందేనని చంద్రశేఖర్ పేర్కొన్నారు. మండల కన్వీనర్ బీవీ సుబ్బారెడ్డి, ఎంపీపీ కందుల వెంకటయ్య, జెడ్పీటీసీ వాగ్యానాయక్, రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ దుగ్గెంపూడి వెంకటరెడ్డి, ఏఎంసీ చైర్మన్ సింగారెడ్డి పోలిరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, దోర్నాల కన్వీనర్ రమణారెడ్డి, రాష్ట్ర ముస్లిం మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎస్.మజీద్, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుమ్మా ఎల్లేష్, మాజీ జెడ్పీటీసీ రామిరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఎల్.రాములు, మాజీ ఎంపీపీ లాజర్, మాజీ ఎంపీపీ ఎం.సుబ్బారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు గాలిరెడ్డి, కృష్ణా, సర్పంచులు కోటిరెడ్డి, యండ్రపల్లిస్వామి, వెంకటేశ్వరనాయక్, డిష్ వెంకటరెడ్డి, వెంకటరెడ్డి, మహిళా నాయకురాలు రమణమ్మ, జానకి రఘు, రోసిరెడ్డి, వెంకటరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, యూషఫ్‌బాషా, లక్ష్మానాయక్ పాల్గొన్నారు.

జగనన్నతోనే పేదల అభ్యున్నతి సాధ్యం



బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాదరెడ్డిలను సన్మానిస్తున్న మాజీ ఎంపీపీలు, నాయకులు

తాళ్లూరు (ముండ్లమూరు): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అన్ని వర్గాల పేదల సంక్షేమం సాధ్యమని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి అన్నారు. మండలంలోని నాగంబొట్లపాలెంలో సంక్రాంతి సందర్భంగా మంగళవారం రాత్రి వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో విద్యుత్ ప్రభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వెంకాయమ్మ, శివప్రసాదరెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమ, అభివృద్ధి ఫలాలను అందించిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్నను చేసుకుంటేనే మనందరికీ మేలు జరుగుతుందన్నారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా గ్రామ స్థాయిలో విత్తనం నుంచి విక్రయం వరకు అవకాశం కల్పించి రైతులకు అండగా నిలిచారన్నారు. ప్రతిపక్షాలు అన్నీ ఏకమై ఎన్ని కుట్రలు పన్నినా రానున్న ఎన్నికల్లో జగనన్న ముఖ్యమంత్రి అవడం ఖాయమన్నారు. దర్శి నియోజకవర్గంలో ప్రతి కుటుంబానికి అండగా నిలిచి వారి అభివృద్ధి తోడ్పాటునందిస్తామన్నారు. అనంతరం ప్రభ ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డిలను గజమాలతో ఘనంగా సన్మానించారు. మాజీ ఎంపీపీలు పోశం మధుసూదనరెడ్డి, కోటా రామిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు తూము వెంకట సుబ్బారెడ్డి, జిల్లా యూత్ ప్రధానకార్యదర్శి జక్కుల రామకృష్ణ, సర్పంచ్ చిమటా సుబ్బారావు, నాయకులు పులి ప్రసాదరెడ్డి, శ్రీనివాసరెడ్డి, అనిల్‌రెడ్డి, మందా శాంసన్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి

- ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి
- వాటర్ ట్యాంకర్, డంపింగ్ ట్రాక్టర్ ప్రారంభం
- యూనిసెఫ్ అందించిన శానిటైజర్ పరికరం కూడా..



ట్రాక్టర్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేపీ

మార్కాపురం టౌన్: మార్కాపురం పట్టణ ప్రజల సౌకర్యార్థం నూతనంగా ప్రభుత్వం మంజూరు చేసిన వాటర్ ట్యాంకరు, పారిశుధ్య ట్రాక్టరును ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణ ప్రజల తాగునీటి అవసరాలు తీర్చేందుకు ట్యాంకర్ ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఇళ్ల నుంచి సేకరించిన చెత్తను డంపింగ్ యార్డుకు తరలించేందుకు ట్రాక్టర్ ట్రాలీని మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. రెండు వాహనాల విలువ రూ.20.80 లక్షలని మున్సిపల్ డీఈ సుబానీ తెలిపారు. యూనిసెఫ్ మంజూరు చేసిన శానిటైజర్ పరికరాన్ని ఎమ్మెల్యే కేపీ ప్రారంభించారు. ప్రజలు కరోనాపై అప్రమత్తంగా ఉండాలని, అనారోగ్య లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యసహాయం పొందాలని సూచించారు. నూతనంగా ఎంపికైన 11 మంది వలంటీర్లకు నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ జి శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాసులు, కౌన్సిలర్లు బుశ్శెట్టి నాగేశ్వరరావు, కొత్త కృష్ణ, సిరాజ్, నాయకులు మారంరెడ్డి కిట్టు, హుస్సేన్ బాషా, ముత్తారెడ్డి వెంకటరెడ్డి, కమీషనర్ రవీంద్ర, మేనేజర్ శ్రీనివాసన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రసూల్, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

భావితరాలకు స్ఫూర్తి అంబేడ్కర్ స్మృతి వనం

- ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి



పార్టీ నేతలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

మార్కాపురం: విజయవాడలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన 206 అడుగుల అంబేడ్కర్ విగ్రహం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం ఆయన క్యాంపు కార్యాలయంలో మార్కాపురం పట్టణ, మార్కాపురం రూరల్, తర్లుపాడు, కొనకనమిట్ల, పొదిలి టౌన్, పొదిలి రూరల్ మండలాల ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈనెల 19న విజయవాడ నగరంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సామాజిక న్యాయ మహాశిల్పం ఆవిష్కరణ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. డాక్టర్ అంబేడ్కర్ స్ఫూర్తితో రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్ సామాజిక న్యాయ మహాయజ్ఞాన్ని నిర్వహిస్తున్నారన్నారు. సమాజంలో అసమానతలు తొలగించేందుకు జగనన్న కృషి చేస్తున్నారన్నారు. మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, కౌన్సిలర్లు, ఎంపీపీలు, జెడ్పీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ ఎస్సీ సెల్ నాయకులు పాల్గొన్నారు.

మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం



పొదిలి : క్రికెట్ పోటీల విజేతకు బహుమతి అందజేస్తున్న తహసీల్దార్, ఎస్సై

పొదిలి రూరల్: క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయని తహసీల్దార్ అశోక్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. పొదిలి ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఆవరణలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా రాజన్న చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గత వారం రోజుల నుంచి నిర్వహిస్తున్న క్రికెట్ పోటీల ముగింపు సభలో ఆయన పాల్గొన్నారు. తహసీల్దార్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ,స్నేహ భావాన్ని పెంపొందిస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ చిన్నతనం నుంచే క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. క్రీడల్లో ఓడిన వారు గెలిచిన వారిని స్ఫూర్తిగా తీసుకుని మరింతగా రాణించాలని సూచించారు. అనంతరం క్రికెట్, ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రాజన్న చారిటబుల్ ట్రస్టు చైర్మన్ బీరం రాజమోహన్‌రెడ్డి, ఎస్సై వెంకట సైదులు, టీచర్లు బీవీరెడ్డి, బాదం రాఘురామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి క్రికెట్ కప్ విజేత విరాట్ టీమ్



పెద్దదోర్నాల: గెలుపొందిన సచివాలయం-2 జట్టుతో అధికారులు

కొనకనమిట్ల: సంక్రాంతి పండగ సందర్భంగా మండలంలోని పెదారికట్ల గ్రామంలో నాలుగు రోజుల పాటు నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ పోటీలు బుధవారంతో ముగిశాయి. టోర్నీలో 10 జట్లు తలపడగా పెదిరాకట్ల ఎస్సీ కాలనీకి చెందిన విరాట్-11 టీమ్ విజేతగా నిలిచింది. రెండో స్థానంలో వెంకటేశ్ టీమ్, మూడో స్థానంలో సన్నీ టీమ్ నిలిచాయి. గెలుపొందిన జట్లకు మొదటి, రెండు, మూడు బహుమతులు వరుసగా రూ.15 వేలు, రూ.12 వేలు, రూ.10 వేలను దాతలు ఫ్రెండ్స్, యోగిరెడ్డి, కేశిరెడ్డి, కోటిరెడ్డి సహకారంతో నిర్వాహకులు వెంకటేశ్, బారా షాహిదుల్లా అందజేశారు. క్రికెట్ కిట్టును డాక్టర్ ఇల్లూరి జీవన్‌రెడ్డి అందజేశారు.

పెద్దదోర్నాల: ఆడుదాం ఆంధ్రాకు సంబంధించిన క్రికెట్ పోటీల్లో మండల స్థాయి క్రికెట్ విజేతగా సచివాలయం-2 జట్టు నిలిచింది. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని క్రీడా మైదానంలో జరిగిన పోటీల్లో సచివాలయం-2 జట్టు విజయం సాధించింది. ఫైనల్ పోరులో సచివాలయం-1, సచివాలయం-2 జట్లు పోటీ పడగా సచివాలయం-2 జట్టు విజయం సాధించి నియోజకవర్గ స్థాయి పోటీలకు అర్హత సాధించింది. పోటీలను వీక్షించిన వారిలో ఎంపీడీఓ నాసర్‌రెడ్డి, ఎంఈఓ మస్తాన్‌నాయక్, పంచాయితీ కార్యదర్శులు మోహనరావు, రంగయ్య, పీడీ రామానాయక్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఆటల పోటీలు

బేస్తవారిపేట: స్థానిక జెడ్పీ బాలుర హైస్కూల్ ఆవరణలో, నేకునాంబాద్‌లో ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి ఆటల పోటీలు బుధవారం నిర్వహించారు. కబడ్డీ, క్రికెట్, ఖోఖో, వాలీబాల్ పోటీలు హోరాహోరీగా జరిగాయి. ఎంపీడీఓ పార్వతి, ఎంఈఓ సీహెచ్ రమణారెడ్డిలు ఆటల పోటీలను పరిశీలించారు.

గిద్దలూరు రూరల్: ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలను ఉత్సాహభరితంగా నిర్వహిస్తున్నారని స్థానిక చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య అన్నారు. స్థానిక నగర పంచాయతీ అధికారుల ఆధ్వర్యంలో ముండ్లపాడు రోడ్డు ఆదర్శ బీఈడీ కళాశాల క్రీడా ప్రాంగణంలో బుధవారం ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు కబడ్డి, క్రికెట్, వాలీబాల్ వంటి ఆటల పోటీలను నిర్వహించారు. నగర పంచాయతీ కమిషనర్ వై.రామకృష్ణయ్య, సచివాలయం టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ రాజారెడ్డి, కార్యదర్శి రాఘవరావు, పీఈటీ శోభన్‌బాబు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలకు బహుమతులు

కొమరోలు: సంక్రాంతి పండగను పురస్కరించుకుని గిద్దలూరు నియోజకవర్గ స్థాయిలో మండలంలోని పోసుపల్లెలో వారం రోజులుగా క్రికెట్ టోర్నమెంట్ వైఎస్సార్ సీపీ నాయకులు కామూరి రమణరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. పోటీలను వారం రోజులుగా నిర్వహించి గెలుపొందిన వారికి కామూరి రమణారెడ్డి నగదు బహుమతి అందచేశారు. ప్రథమ స్థానంలో నిలిచిన పోసుపల్లె యూత్ టీమ్ సభ్యులకు 25016 రూపాయలు నగదు బహుమతిని, రన్నర్స్‌గా నిలిచిన రెడ్డిచెర్ల టీమ్ సభ్యులకు 15016 రూపాయల నగదు బహుమతిని కామూరి రమణరెడ్డి పోసుపల్లెలోని రాములవారి దేవాలయం వద్ద అందచేసి క్రీడాకారులను అభినందించారు.

మండల స్థాయి క్రికెట్ విజేత మీర్జాపేట

తర్లుపాడు: ఆడుదాం ఆంధ్రా పోటీల్లో భాగంగా బుధవారం తర్లుపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ మైదనాంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. చెన్నారెడ్డిపల్లి-మీర్జాపేట జట్ల మధ్య తుది మ్యాచ్ హోరాహోరీగా సాగింది. మరో మూడు బంతులు మిగిలి ఉండగా మీర్జాపేట జట్టు విజయం సాధించి నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపికైంది. క్రికెట్ మ్యాచ్‌ను ఎంపీపీ భూలక్ష్మీ రామసుబ్బారెడ్డి ప్రారంభించగా.. ఎంపీడీఓ ఎస్. నరసింహులు పర్యవేక్షించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కె.సత్యనారాయణరెడ్డి, మీర్జాపేట సర్పంచ్ కాశయ్య, గొల్లపల్లి సర్పంచ్ రామిరెడ్డి, నాగేళ్లముడుపు సర్పంచ్ అంజయ్య, తర్లుపాడు సర్పంచ్ పి.వరాలు, మంగళకుంట వైస్ సర్పంచ్ జి.రాజేంద్రప్రసాద్, నాయకులు శివ, మహేష్, శేషయ్య, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.